స్థానిక సమరానికి రంగం సిద్ధం

ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు బిజీ

ఎన్నికల ఏర్పాట్లపై శిక్షణ శిబిరంలో సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

-వికారాబాద్ జిల్లాలో చురుగ్గా పోలింగ్ ఏర్పాట్లు

-227 ఎంపిటిసి, 20 జడ్పీటీసీ స్థానాలు

-594 పంచాయతీలు, 5,058 వార్డులకు ఎన్నికలు

-పోలింగ్ స్టేషన్‌లు 1,289

- మూడు కౌంటింగ్ సెంటర్లు

-12 మంది జిల్లా నోడల్ అధికారుల నియామకం

వికారాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త : జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పటిష్ట కార్యాచరణ చేపట్టింది. మూడు విడతలుగా పోలింగ్ నిర్వహించటానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 20 మండలాల్లోని 594 గ్రామపంచాయతీలకు, 5,058 వార్డులకు పోలింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మరోవైపు 20 జడ్పిటిసి, 227 ఎంపిటిసి స్థానాల ఎన్నికల ఽ రెండు విడతలలో నిర్వహించేందుకు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసి హాలు నందు అదనపు కలెక్టర్, డిపిఓలతో పాటు కలెక్టర్ ఎన్నికల ఏర్పాట్ల వివరాలను మీడియాకు వివరించారు.

గ్రామపంచాయతీ ఎన్నికల ఽ రెండవ విడతలో కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్ పేట్, దుద్యాల, వికారాబాద్, ధరూర్, మోమిన్ పేట, నవాబ్ పేట్, బంట్వారం, మర్పల్లి, కోటపల్లి మండలాల్లోని 288 గ్రామ పంచాయతీలలో 2,490 వార్డులలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మూడవ విడతలో పరిగి, పూడూర్, కుల్కచెర్ల, చౌడాపూర్, దోమ, తాండూర్, బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్, మండలాల్లోని 306 గ్రామ పంచాయతీలలోని 2,568 వార్డులలో ఎన్నికల ఽ నిర్వహించనున్నారు.

రెండు విడతలలో జరిగే 227 ఏంపిటిసి, 20 జడ్పీటీసీ స్థానాలకు గాను 594 గ్రామపంచాయతీలలో ఏర్పాట్లు చేస్తున్నారు. మొద టి విడతలో 11 మండలాలకు 115 పోలింగ్ స్టేషన్లను రెండవ విడతలో 9 మండలాలకు 112 పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేస్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం జిల్లా వ్యాప్తంగా 1289 పోలింగ్ స్టేషన్‌లు, 614 పోలింగ్ లొకేష న్లు ఏర్పాటు చేయనున్నారు.

పంచాయతీ, జడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు 4, రిసిప్సన్ సెంటర్లు 4, స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు చేస్తుండగా.. అనంతరం ఎన్నికల ఫలితాల లెక్కింపు కోసం మూడు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.

మహిళా ఓటర్లే అధికం

జిల్లాలో మొత్తం ఓటర్లు 6,98,472 మంది ఉన్నారని, వారిలో పురుషులు 3,43,668, మహిళలు 3,54,788, ఇతరులు 16 మంది ఉన్నారని కలెక్టర్ తెలిపారు.

59 సిట్టింగ్ స్క్వాడ్స్ టీంలు

మొత్తంగా ఎన్నికల నిర్వహణ కోసం 12 మంది జిల్లా నోడల్ అధికారులు, 105 మంది జోనల్ స్థాయి అధికారులు, 45 ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీంలు, 59 సిట్టింగ్ స్క్వాడ్స్ టీంలు, 20 యంసిసి బృందాల ను నియమించామని కలెక్టర్ తెలిపారు.

మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ

మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి వచ్చిందని చెప్పారు. ఎం.సి.సి

అమలులోకి ఎన్నికల కోడ్

నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యల ఽ చేపట్టి మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్స్ చౌదరి, డిపిఓ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయమే కీలకం

పారదర్శకంగా ఎన్నికల విధులు ప్రతిబాధ్యత రిటర్నింగ్ అధికారిదే

పూర్తి అవగాహన ఉంటేనే పకడ్బందీగా నిర్వహణ

-వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్ దిశా నిర్దేశం

2

ఎన్నికల ఖర్చుపై నిఘా

సభలు సమావేశాలకు అనుమతులు తప్పనిసరి

నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

రాజకీయ పార్టీల కదలికలపై ప్రత్యేక దృష్టి

అధికారులకు రంగారెడ్డి కలెక్టర్ ఆదేశం

3

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సులు - మేడ్చల్ కలెక్టర్ మనుచౌదరి ఆదేశం 3

అలుగుకు పర్యాటకుల తాకిడి

భారీ వర్షాలకు పెరిగిన వరద



మహేశ్వరంలో అడుగడుగునా మట్టి మాఫియా దందా

పది గ్రామాల్లో 200 ఎకరాల్లో తవ్వకాలు

రాజకీయ పార్టీల అండదండలతో దోపిడీ

జేసీబీలు, టిప్పర్లతో భారీగా తరలింపు

మహేశ్వరం మండలంలో నిత్యం లక్షల్లో వ్యాపారం

చోద్యం చూస్తున్న రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖలు

మహేశ్వరం, అక్టోబరు 6 ప్రభాతవార్త : మహేశ్వరం మండలంలో మట్టి మాఫియా పేట్రేగిపోతోంది. నాగారం, సిగిరిపురం, నాగిరెడ్డిపల్లి, రామారావు చౌరస్తా, దుబ్బచెర్ల, కోళ్ల పడకల్, మాణిక్యమ్మ గూడా, గంగారం తండా, ఉప్పు గడ్డ తండా, మైలార్ బై తండా కొత్త తండా, తుమ్మలూరు, గట్టుపల్లి గ్రామాలలోని ప్రభుత్వ భూముల్లో గత పది సంవత్సరాల కాలంలో 150 ఎకరాల నుంచి 200 ఎకరాల ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టిని కొల్లగొట్టేస్తున్నారు. ఇప్పటివరకు మహేశ్వరం మండలం నుంచి రూ.200 కోట్లకు పైగా విలువ చేసే మట్టిని రియల్ ఎస్టేట్ దళారులు, మట్టి మాఫియా నాయకులు అమ్ముకున్నారని విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ భూముల్లో ఆరు ఫీట్ల నుంచి పది పన్నెండు ఫీట్ల వరకు హిటాచి జెసిబి లతో అర్ధరాత్రి పూట మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నారు. అక్రమ మట్టి రవాణాపై చర్యలు చేపట్టాలని సాక్షాత్తు స్థానిక శాసన సభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యుడు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి అనేక మంది ఆధారాలతో సహా ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం కనిపించలేదు. అక్రమ మట్టి దందా వెనకాల కొంతమంది బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నేతల హస్తం ఉందన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

కఠిన చర్యలు తీసుకుంటాం : ఎమ్మార్వో చిన్న అప్పలనాయుడు

మహేశ్వరంలో తవ్వేసిన మట్టి దిబ్బలు

మట్టి దందా మాఫియాపై కఠిన చర్యలు చేపడతామని కొత్తగా పదవి బాధ్యతలు తీసుకున్న మహేశ్వరం ఎమ్మార్వో చిన్నఅప్పలనాయుడు స్పష్టం చేశారు. అక్రమ మట్టి దందా వ్యాపారంపై మహేశ్వరం ఎమ్మార్వో చిన్న అప్పల నాయుడు ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లా డుతూ... తాను కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టానని మహేశ్వరం మండలంలో ఇకనుంచి ప్రభుత్వ సంబంధిత అధికారులు అనుమతి లేకుండా ప్రభుత్వ మిగతా 2లో

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

భర్తకు తీవ్ర గాయాలు - స్కూటీని ఢీ కొట్టిన కంటైనర్

మేడ్చల్‌లో విషాదం

మేడ్చల్, అక్టోబర్ 6. ప్రభాతవార్త : మేడ్చల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబాన్ని కుదిపేసింది. భార్య మృతి చెందగా భర్తకు తీవ్రగాయాలైయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట మండలం పూజారి పల్లం గ్రామానికి చెందిన అంబటి శ్రీను (38) తన కుటుంబంతో కలిసి వలస వచ్చి మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో నివాసముంటూ ప్రైవేట్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం సాయంత్రం తన భార్య కళావతితో (35) కలిసి స్కూటీపై మేడ్చల్ నుంచి అత్వెల్లికి వెళుతుండగా మేడ్చల్ ఐటీఐ సమీపంలోని రాఘవేంద్ర వైన్స్ సమీపానికి చేరుకునే సరికి వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని కంటైనర్ వాహనం వారి స్కూటీని ఢీకొట్టింది. దీంతో కళావతి అక్కడికక్కడే మృతిచెందగా, శ్రీను తీవ్రంగా గాయ పడ్డాడు. ఘటనకు కారణమైన కంటైనర్ డ్రైవర్ వాహనాన్ని అక్క డే వదిలి పారిపోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన శ్రీనును స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మేడ్చల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కంటైనర్ వాహనాన్ని గుర్తించేందుకు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ పుటేజీని పరిశీలిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఒక క్షణంలో చీకటి కమ్మిన కుటుంబం...

సాధారణంగా కనిపించే రోడ్డు ప్రయాణం, క్షణాల్లోనే దుర్ఘటనగా మారింది. ఒక నిర్లక్ష్య డ్రైవర్ కారణంగా ఒక ప్రాణం బలైపోగా, మరో వ్యక్తి జీవితాంతం ఆ బాధను మోసే పరిస్థితి ఏర్పడింది. పోలీసులు నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామంటూ హామీ ఇస్తున్నారు. భార్యభర్తలు ఒకే వాహనంపై సంతోషంగా వెళుతూ క్షణంలోనే భార్య చనిపోగా భర్త అపస్మారక స్థితికి చేరడంతో ఆ సంఘటన చూసిన అక్కడి ప్రజలు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సంఘటనకు కారణమైన డ్రైవర్‌ను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

రాజధానికి త్రిపులార్ సెగ

నవాబ్‌పేట ఠాణా వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

హుడా ముట్టడికి రైతులు యత్నం, అరెస్ట్

రైతులను వదలి పెట్టండి ఎస్పీకి సబితారెడ్డి ఫోన్

నవాబ్‌పేట ఠాణాలో మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఆందోళన బాటలో మరో ఐదు మండలాల రైతులు

ఎస్పీతో ఫోన్లో మాట్లాడుతున్న సబితారెడ్డి

(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)

రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ నిరాకరణ ఉద్యమం తారస్థాయికి చేరుకుంది. త్రిపులార్ అలైన్‌మెంట్ మార్పు వల్ల భూములు కోల్పోతున్న పేద రైతులు సోమవారం రాజధాని హైదరాబాద్‌లో హుడా ఆఫీసు ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వారిని అడ్డుకుని నవాబ్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్ నేతృత్వంలో నవాబ్‌పేట మండలం యావపూర్, చిట్టిగిద్ద తదితర గ్రామాల రైతులు పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు బయలు దేరుతుండగా పోలీసులు అడ్డుకున్నారు.

బిఆర్ఎస్ నేతల సంఘీభావం

రైతులను నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించడంపై బిసి కమిషన్ సభ్యుడు శుభప్రద్‌పటేల్ ఉదయం మాజీ మంత్రి సబితారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దాంతో ఆమె తీవ్రస్థాయిలో స్పందించారు. న్యాయం కోసం పోరాడే రైతులను ఎలా అరెస్టు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను వెంటనే వదిలి పెట్టాలంటూ వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డికి సూచించారు. రైతుల అక్రమ అరెస్టులపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ ఠాణాకు వద్ద సంఘీభావం తెలిపారు. మంగళవారం మాజీ మంత్రి సబితా రెడ్డి నవాబ్‌పేట మండల రైతులను పరామర్శించేందుకు వస్తున్నట్లు ప్రకటించారు.

ఆందోళన బాటలో మరికొన్ని గ్రామాలు

ఒక్క నవాబ్‌పేట రైతులే కాకుండా త్రిపులార్ నిర్మించ తలపెట్టిన మోమిన్‌పేట, నవాబ్‌పేట, వికారాబాద్, పూడూరు, పరిగి మండలాల్లో భూములు కోల్పోతున్న రైతులు కూడా ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు.

ఎకరా 4 కోట్ల వరకూ ధర

ప్రభుత్వం ఆరు లేన్ల త్రిపులార్‌ను 340 కిలోమీటర్ల పొడవు చేపట్టాలని, వివిధ జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ రోడ్డు నిర్మించేందుకు స్కెచ్ వేసింది. ఉత్తర, దక్షిణ విభాగాలుగా విభజించి త్రిపులార్ నిర్మాణం చేపట్టనున్నారు. దక్షిణ విభాగంలో వికారాబాద్ జిల్లాలోని పూడూరు, పరిగి, నవాబ్‌పేట, మోమిన్‌పేట మండలాలలో ఎకరా 2 నుంచి 4 కోట్ల రూపాయలకు పైగానే ధరలు పలుకుతున్నాయి. చాలామంది చిన్న, సన్నకారు రైతులకు ఎకరా నుంచి మూడెకరాల భూములే ఉన్నాయి.

త్రిపులార్ కొత్త అలైన్‌మెంట్ వల్ల అన్యాయం జరుగుతుందని అంటున్నారు. శంషాబాద్ నుంచి వికారాబాద్ జిల్లా వరకు రేడియల్ రోడ్డు నిర్మాణం కూడా చేపట్టవద్దని డిమాండ్ చేస్తున్నారు. శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు నుంచి పరిగి వరకు 55 కిలోమీటర్ల రేడియల్ రోడ్డు ప్రతిపాదించారు. ఈ రోడ్డు నిర్మాణంలో నాలుగు మండలాలు, 24 గ్రామాలకు అనుసంధానం చేయనున్నారు. త్రిపులార్‌తో పాటు రేడియల్ రోడ్డు నిర్మాణం వల్ల బీసీ, దళిత, మైనార్టీలకు చెందిన సన్నకారు రైతులకే అన్యాయం జరుగుతుందని వాపోతున్నారు.

రైతుల ఉద్యమానికి అండగా ఉంటా మాజీ మంత్రి సబితారెడ్డి

న్యాయబద్ధంగా చేపడుతున్న రైతుల ఉద్యమానికి అండగా ఉంటానని మాజీ మంత్రి పి.సబితారెడ్డి భరోసా ఇచ్చారు. భూములు స్వాధీనం చేసుకో వాలనుకుంటున్న ప్రభుత్వం రైతులకు ఇంత వరకు ఎలాంటి భరోసా ఇవ్వలేదని ఆందోళనవ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించవద్దని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేసే హక్కు రైతులకు ఉందన్నారు. భూములు కోల్పోతుంటే న్యాయం కావాలని రైతుల ఎవరిని అడగాలని ప్రశ్నించారు. స్థానిక రైతులతో అధైర్యపడవద్దని సూచించారు. మంగళవారం నవాబ్‌పేట మండలానికి వచ్చి రైతులను పరామర్శిస్తామన్నారు. బాధిత రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని ఆమె తెలిపారు.

దొంగలా.. నక్సలైట్లా : మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ధ్వజం

భూములు కోల్పోతున్న రైతులను పోలీస్‌స్టేషన్‌కు ఎలా తీసుకువస్తారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మా జీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ ప్రశ్నించారు. రైతులు దొం గలా.. నక్సలైట్లా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం దక్కాలని అన్నారు. ఇది ప్రజాపాలన కాదని, అరాచక పాలన అంటూ ఆరోపించారు. త్రిపులార్ అలైన్‌మెంట్ మార్పు చేయవద్దని రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ని ఆశ్రయించినా న్యాయం దక్కలేదన్నారు. లగచర్లలో భూములు కోల్పోయిన రైతులపై కేసుల నమోదు చేసిన ప్రభుత్వం ఈ రైతులపై కేసులు పెట్టేందుకు సిద్ధమైందని విమర్శించారు. రైతుల ఉద్యమానికి బీఆర్ఎస్ వెన్నంటి ఉంటుందని ఆనంద్ అన్నారు.

రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

4

కోట్లు ఖర్చుచేసినా

ప్రయోజనం సున్న

దోర్నాల స్టేషన్-ధారూర్ రహదారితో అవస్థలు

వంతెన నిర్మించి అప్రోచ్ వదిలేసిన వైనం

4

పట్టపగలే టోకరా

మెరుగు పెడతామని తులంన్నర బంగారు హారం, వెండి కడియాలు చోరీ

వెలిజర్లలో వృద్ధురాలిని చీట్ చేసిన కేటుగాళ్లు

దేహశుద్ధి చేసి పోలీసులకు పట్టించిన గ్రామస్థులు

4

ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కంసాన్‌పల్లి దర్గాలో

ఘనంగా గంధోత్సవం

4

జ్ఞాన సరస్వతి ఆలయానికి మొదటి నెల జీతం రూ.లక్ష విరాళం

యువ ఎక్సైజ్ అధికారిణి తేజస్విని ఆదర్శం

భారతీయ కళల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ఆశీర్వాదం అందచేస్తున్న ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల

అప్జల్‌గంజ్,అక్టోబర్ 6ప్రభాతవార్త:
విద్యతోపాటు భారతీయ కళలపై పట్ల ఆసక్తి పెంచుకోవాలని ప్రజా ఏక్తా జాతీయ పార్టీ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ గుప్త అన్నారు. కొడియాపాటి తనవిభరత నాట్యం అరగ్రేటం చేసే ముందు గజ పూజ చేశారు. ఈ పూజ కార్యక్రమంలో ప్రజా ఏక్తాపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త పాల్గొన్ని ప్రత్యేక పూజ చేశారు. ఈ సందర్భంగా చిన్నారి కోడియాపాక తనవి భరత నాట్యం నేర్చుకోవడం పట్ల ఆయన అభినందించారు. భారత దేశంలో భరత నాట్యం,కూచిపూడి కళలకు ఎంతో గౌరవం ఉందన్నారు. తమ పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చిన్నారి తనవి భరత నాట్యంలో పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. తనవి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో చండీ హోమం

శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం.

బేగంపేట అక్టోబరు 6,ప్రభాతవార్త
సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో సోమవారం చండీ హోమం నిర్వహించారు. ఈ హోమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జి.మనోహర్‌రెడ్డి,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సురిటి రామేశ్వర్ 100మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ ఓ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు.

సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి: బిజెపి డిమాండ్

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బిజెపి నేతలు

అల్వాల్, అక్టోబరు 6 ప్రభాతవార్త:
ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు ఇచ్చిన సిబ్బందిపై తక్షణం చర్యలు తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో బాగంగా సర్కిల్ డిసి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించిన అనంతరం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సర్వే నెంబర్లు 573, 574, 575లోని ఖాళీ స్థలాలలో నిర్మాణాలు లేకుండా 80 ఇంటి నెంబర్లు మంజూరు చేయడాన్ని పెద్ద స్కామ్‌గా వారు అభివర్ణించారు. న్యాయపరమైన వివాదాలు ఉన్నా వాటిని పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. అక్రమంగా ఇంటి నెంబర్లు మంజూరు చేసిన సిబ్బందిని తక్షణం విధులు నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్టీ కో కన్వీనర్ మల్లిఖార్జున్ గౌడ్ నేతలు మాణిక్యరెడ్డి, క్రిష్ణారెడ్డి, దండుగుల వెంకటేష్, అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల దశ దిశ నిర్ధేశించేది ఉపాధ్యాయులే

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న పూర్వవిద్యార్థులు

కుత్బుల్లాపూర్, అక్టోబరు6 ప్రభాతవార్త
భావి భారతపౌరులుగా బాల్యంనుండే తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత కేవలం ఉపాధ్యాయులతోనే సాధ్యమని భారతీయ జనతాపార్టీ నాయకులు ఓబిసి మెర్చా అసెంబ్లీ కొ-కన్వీనర్ తాళ్లూరి రాము అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 1995-96 సంవత్సర పూర్వ విద్యార్థుల నాయకత్వంలో ఖానాపూర్‌లో పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఉపాధ్యాయులను ఘనంగా షాలువాలు, పూలదండలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బూదారావుపేటలోని జిల్లా పరిషత్‌పాఠశాలలో 1995-96లో చదువుకున్న పూర్వ విద్యార్థులు అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం అభినంద నీయమన్నారు. గురుబ్రహ్మ, గురుర్‌విష్ణు గురుదేవో మహేశ్వరా అన్నసూక్తిని గురువులు విద్యార్థులకు బోధిస్తే దానినితూచా తప్పకుండా పాటించి గురువులను సత్కరించి క్రమశిక్షణ, విజ్ఞతను చాటుకున్న పూర్వ విద్యార్థులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర స్వామి, రవిందర్, ప్రభాకర్, గంగాధర్, బెంజిమెన్‌నుపూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

పిజి, పిహెచ్‌డి కోర్సుల ప్రవేశాల గడువు పొడిగింపు

అత్తాపూర్ అక్టోబరు6,ప్రభాతవార్త :
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి నిర్వహించనున్న పీజీ (రెగ్యులర్ మరియు ప్రత్యేక కోటా), పీ హెచ్ డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు దాఖలు చేసుకునే గడువు ని పొడిగించినట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ప్రకటించారు. ఆసక్తి కల అభ్యర్థులు తమ దరఖాస్తులని ఆన్ లైన్ లో ఈ నెల 12 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దాఖలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 11 వ తేదీ వరకూ దరఖాస్తు రుసుము చెల్లించవచ్చని వివరించారు. అభ్యర్థుల వినతి మేరకు ఈ నెల 6 వ తేదీ వరకూ ఉన్న దరఖాస్తులు దాఖలు చేసుకునే గడువుని 12 వ తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు కోర్సులకు సంబందించిన పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యోస్ నాయక్‌నుజాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు శ్రీపాద్‌యోస్‌నాయక్‌ను శాలువ కప్పి బొకె అందచేశారు.

సమన్వయమే కీలకం

-పారదర్శకంగా ఎన్నికల విధులు
-ప్రతిబాధ్యత రిటర్నింగ్ అధికారిదే
-పూర్తి అవగాహన ఉంటేనే పకడ్బందీగా నిర్వహణ
-ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్ దిశా నిర్దేశం

వికారాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త : ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయంగా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబందించి, రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల విధులు, బాధ్యతలు, నియమ నిబంధనల పైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధుల ం అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్ ం క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత, రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్‌కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాల ం క్షుణ్ణంగా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ కీలకమైనదని అన్నారు. అదనపు కలెక్టర్ నామినేషన్లపై రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచనలు చేశారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డీఆర్‌డీఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, డీఆర్‌ఓ మంగీలాల్, ఆర్‌డీఓ వాసుచంద్ర, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీధర్ రెడ్డి, ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వోలు, ఏఆర్వో లు, ఎంపీడీవోలు మండల స్పెషల్ ఆఫీసర్లు, మండలస్తాయి మాస్టర్ ట్రైనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ కుటుంబానికి బిఆర్ఎస్ అండ

ఎస్సార్టీనగర్‌లో మైనారిటీ అధ్యక్షులు సర్దార్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజ్.

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 6, ప్రభాతవార్త
అన్ని వేలల కార్యకర్తలకు అండగా నిలచే పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని బోరబండ బీఆర్ఎస్ ఇంచార్జ్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజులు అన్నారు. గత కొన్ని నెలల క్రితం బోరబండ డివిజన్ పరిధిలోని ఎస్సార్టీ నగర్‌లో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్దార్ మృతి చెందగా ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం సర్దార్ కుటుంబానికి ఇంటిని నిర్మాణం కోసం రూ.3 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం పాటు పడిన సార్దర్ ఇంటి నిర్మాణం చేపడుతుంటే కాంగ్రెస్ నాయకులు సర్దార్ కుటుంబాన్ని ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేక కక్ష్య పూరితంగా వ్యవహరించడంతో తీవ్ర మనోవేదనకు గురై సర్దార్ ఆత్మహత్యకు పాల్పడ్డారని సార్దర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ కుమారుడు మాగంటి వాత్సల్య బాధిత కుటుంబాన్ని కలిసి మనో ధైర్యాని అందించారు.

చిన్నారుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలి : పిఎసి చైర్మన్ హరికెపూడి గాంధీ

కెపిహెచ్బి కాలనీ, అక్టోబర్ 6, ప్రభాతవార్త
చిన్నారులలో దాగిన సృజనాత్మకతను వెలికి తీసి వారిలో పోటీతత్వం నెలకొల్పి చిన్నారులు ఎంచుకున్న రంగాలలో ప్రోత్సాహించాలని, వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి అటు వైపు ప్రోత్సహిస్తే విజేతలుగా నిలుస్తారని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని రాంకీ పెరల్ కాలనీలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచిన చిన్నారులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బహుమతులను అందజేశారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ చిన్నారులలో దాగిన సృజనాత్మకతను వెలికి తీసి వారిలో పోటీతత్వం నెలకొల్పి ప్రోత్సాహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్ మృతదేహాన్ని తెప్పించేందుకు ప్రభుత్వం కృషి : విహెచ్

చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న హనుమంతరావు.

వనస్థలిపురం. అక్టోబర్.6.ప్రభాతవార్త. అమెరికాలో దుండగుల కాల్పుల్లో మృతిచెందిన పోలే. చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను సీనియర్ కాంగెస్ నాయకులు,మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు సోమవారం బి.యన్.రెడ్డి. నగర్ టీచర్స్ కాలనీలో గల చంద్రశేఖర్ నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అమెరికా నుండి చంద్రశేఖర్ మృతదేహాన్ని తెప్పించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. పరామర్శించిన వారిలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్వాడి గో బ్యాక్ జెఎసికి ఏర్పాటైన నూతన కార్యవర్గం

సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

సైఫాబాద్, అక్టోబరు 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఏర్పాటైన మార్వాడి గో బ్యాక్ జెఎసికి సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ మార్వాడి గో బ్యాక్ జెఎసిని రాష్ట్రంలో మరింతగా బలోపేతం చేయడానికే నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోడం జరిగిందని జెఎసి రాష్ట్ర కమిటీ ఛైర్మన్ డా.పిడమర్తి రవి చెప్పారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జెఎసి కో-ఛైర్మన్‌గా కరాటే శ్రీహరి, కో-ఆర్డినేటర్‌గా బొమ్మర స్టాలిన్, ఉపాధ్యక్షుడిగా అందె కృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా సురేందర్ సన్ని, పి.రాములునేత, డా.మీసాల మల్లేష్, వైస్-ఛైర్మన్‌గా గజ్జల మల్లికార్జున్, మాడుగుల నరసింహ, గుర్రం కోటేష్, రాష్ట్ర కార్యదర్శిగా మాడుగుల శివ, నక్క రమేష్, జోగు గణేష్, శ్రీనివాస్‌గౌడ్, సూర్యారావు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా చాగంటి శేఖర్, సికింద్రాబాద్‌కు కిషన్‌యాదవ్, మహబూబ్‌నగర్‌కు బుర్ర సురేష్, యువజన విభాగం అధ్యక్షుడిగా నక్క మహేష్, మహిళా కన్వీనర్స్‌గా వరలక్ష్మి, ఓయూ జెఎసి అధ్యక్షుడిగా ఎండి రహీం నియమితులైనారని ఆయన చెప్పారు.

పేదల కోసం 'విక్టిమ్స్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్' ఏర్పాటు

సైఫాబాద్, అక్టోబరు 6 ప్రభాతవార్త: నిస్సాహాయులైన వృద్ధులు, చేతగానివారు, మహిళలకు పోలీసులు-కోర్టులు అంటేనే భయం ఉన్నవారికి మద్దతుగా ఒక లీగల్ టీమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని 'విక్టిమ్స్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్' తెలిపింది. పేదలకు సంబంధించి ఆర్థిక నేరాలు, రియల్ ఏస్టేట్, చిట్‌ఫండ్స్, అక్రమ ఆర్థిక మోసాలు, షేర్ మార్కెట్ మోసాలు, గృహ హింస తదితర సమస్యల పరిష్కారం కోసం ఉచితంగా సేవలు అందించడానికి ఈ 'విక్టిమ్స్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్' ఏర్పాటు చేయడం జరిగిందని ట్రస్ట్ కన్వీనర్ జి.గిరిప్రసాద్‌శర్మ, కో-కన్వీనర్ మామిళ్లపల్లి విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వృద్ధులు, నిరుపేదలకు నేరుగా ప్రభుత్వమే తమ ఇంటి వద్దకు వచ్చి సేవలు అందించే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు ఇచ్చిన పిర్యాదు మేరకు ముందుకు సాగుతామని చెప్పారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు న్యాయ సలహాలు తీసుకుని ముందుకు సాగుతామన్నారు. ఇతర వివిరాలకు 9701609689 సెల్ నెంబరుకు ఫోన్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమంపై కీలక సమావేశం

దుండిగల్, అక్టోబర్ 6, ప్రభాతవార్త
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బాకీ కార్డు ఉద్యమాన్ని మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మల్లా రెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణరావు, వివేకానంద గౌడ్, బండారి లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి అలాగే మాల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలతో పాటు జిల్లా ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను పూర్తిగా మోసం చేసిందని, ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ప్రజల పట్ల ఈ కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని, వంచనను బయటపెట్టడానికి బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు రూపంలో ప్రజల్లోకి వస్తోందని పేర్కొన్నారు.

జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ప్రగతి నగర్‌లో వృద్ధ ఓబన్న వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం నాయకులు దండుగుల స్వామి, దండుగుల ఎల్ల స్వామి, మార్ల మధు, రామకృష్ణ, అశోక్, సత్తయ్య, రాముడు, దండు స్వామి, రాజు, శివ, చంద్రయ్య, శ్రీనివాస్, శేఖర్, వడ్డెర బంధువులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు చెల్లించడంలో రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం : వేముల రామకృష్ణ

హైదరాబాద్ అక్టోబరు 6 ప్రభాతవార్త: రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల బకాయిలను చెల్లించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆరోపించారు. సోమవారం బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ సుందరీకరణకు నిధులు మాత్రం వస్తాయని, కాని రాష్ట్రంలో 12.75లక్షల మంది విద్యార్థుల స్కాలర్‌షిప్పులకు మాత్రం నిధులు మంజూరు చేయడం సాధ్యం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపకార వేతనాలు సరైన సమయంలో అందకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఫలితంగా ఉన్నతం విద్యలో రాణించాలనే కల నెరవేరడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలు, మూసి సుందరీకరణపై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదన్నారు. ఈ సమాశంలో బీసీ విద్యార్థి సంఘం నేతలు రాజేష్, ప్రవీణ్, కుమార్, జగదీష్, దయాకర్, బాలు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాలను తొలగించాలి
సిపిఐ నేతల డిమాండ్

నిజాంపేట్, అక్టోబర్ 6, ప్రభాతవార్త
అక్రమ నిర్మాణాలను తొలగించి, ప్రగతి నగర్ వైకుంఠదా మని అభివృద్ధి చేయాలనీ సీపీఐ అధ్యర్యంలో బుద్ధాభవ న్లోని హైడ్రా ప్రజావానిలో అడిషనల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలాభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండలంలో కబ్జాదారులు వెయ్యిల కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను ఇష్టరాజ్యాంగ కబ్జాచేస్తుంటే రెవిన్యూ, మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. సంతోష్ నాయక్ అనే వ్యక్తి నిజాంపేట్ సర్వే నెంబర్ 191లో 59జిఓ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవడమే కాకుండా దాదాపు 200గజాలు కబ్జా చేసి పర్మిషన్ లేకుం డా అక్రమ నిర్మాణం చేస్తుండని ఎన్ని సార్లు పిర్యాదు చేసిన రెవిన్యూ, మున్సిపల్ అధికారులకు పట్టించుకోలే దన్నారు. పైగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను కలెక్టర్‌కి ఇచ్చే రిపోర్టులో సంతోష్ నాయక్ బిల్డింగ్ పూర్తిగా తొలగిచ్చినట్లు ఇచ్చాడు అంటే అధికారుల పనితీరు ఎలా ఉంటుం దో అర్థం చేసుకోవచ్చని అన్నారు. గతంలో ఎర్ర కుంటలో మాజీ కమిషనర్ ఏమైదో, గతంలో నిజాంపేట్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీదేవి ఏమైందో గుర్తు పెట్టుకోవలని వారు గుర్తుచేశారు. అలాగే నిజాంపేట్ ఇందిరమ్మ ఇల్లు ఫేస్ 3 బ్లాక్ 21,22 వెనక జరుగుతున్న ప్రభుత్వ స్థలం ఆక్ర మించి చేస్తున్న అక్రమ నిర్మాణం దసరా పండుగ ముందు ఆగింది. పండగ సందర్భంగా ఇప్పుడు మళ్ళీ కొనసాగు తుందని గుర్తు చేశారు. అలాగే అక్రమ షెడ్లు ఎక్కడ పడితే అక్కడ ప్రగతి నగర్ జగన్ స్టూడియో దగ్గర కూడా చేస్తున్నారని పిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ బొజ్జ సరితకి చీమ కూటినట్లు కూడా ఐయితలేదు. కొద్దిగా దానిపై దృష్టి పెట్టి పరిశీలించాలని వారు గుర్తు చేశారు. ఒక వైపు ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే సాధారణ ప్రజలు మర ణించిన తరువాత వారి అంతక్రియలు చేయడానికి గత కొంత కాలంగా ఉపయోగిస్తున్న ప్రాంతాని కూడా కబ్జా చేస్తే స్థానిక నాయకులు తప్ప, ఒక అధికారి ప్రభుత్వ, ప్రతిపక్ష నాయకులు అట్టి సమస్యను పరిస్కారం చేయక పోవడం అంటే ఓటు రాజకీయలు తప్ప ప్రజాసమస్యలతో సంబంధం లేదని నిర్ధారణ అవుతుందని అన్నారు. పై సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పొన్నికంటి దాస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు

చిక్కడపల్లి, అక్టోబరు 6 ప్రభాతవార్త:
చిక్కడపల్లి బాపూనగర్‌లోని బాపుసేవక్ సమాజ్, శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని శివశ్రీ ఆనంద్‌స్వామి, శివశ్రీ ఈశ్వర్‌స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా విశేషంగా పూజలు నిర్వహించారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్ కుమార్, బిజెపి నేత జి.దామోదర్ తదితరులు పాల్గొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో సకల సుఖాలు ప్ర తి ఒక్కరికీ కలగాలని ఆశిస్తున్నానని అన్నారు. ఉత్సవాల ను పురస్కరించుకుని భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్ర మం జరిగింది.

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న హన్మంత్‌రెడ్డి

రోడ్డు పనుల నాణ్యతలో రాజీపడే ప్రసక్తేలేదు : కొలన్ హన్మంత్‌రెడ్డి

కొంపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త
రోడ్డు పనులలో నాణ్యతలో రాజీపడే ప్రసక్తేలేదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎల్.జి విస్టాస్‌లో బి.టి రోడ్డు పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు హన్మంత్‌రెడ్డి దృష్టికి తీసుకవచ్చి సమస్య ను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన హన్మంత్ రెడ్డి మున్సిల్ ఫండ్స్ ద్వారా బి.టి రోడ్డు నిర్మాణానికి కొరకు రూ.40,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంజూరైన నిధులతో సోమవా రం కొలన్ హన్మంత్ రెడి ముఖ్య అతిథిగా పాల్గొని శంకు స్థాపన చేశారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్, ఎక్స్ వార్డు మెంబెర్ కావాలి గోపాల్ ముదిరాజ్, ఎక్స్ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, జైబెరి గోపాల్ రెడ్డి, అంజి ముదిరాజ్, నాగరాజు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్ద నోళ్ల సంజీవ రెడ్డి కాలనీ అధ్యక్షులు అధ్యక్షులు భాగ్యరెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ

పోలీసులు అక్రమ అరెస్టులతో

రైతు ఉద్యమాన్ని ఆపలేరు

హెచ్ఎండిఏ కార్యాలయానికి వెళ్లకుండా అడ్డగింత

తలకొండపల్లి అక్టోబర్ 6,ప్రభాత వార్త: రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితుల సమస్యలను చెప్పుకోవడానికి హెచ్ఎండిఏ కమిషనర్ ను కలవడానికి వెళ్తున్నారన్న నేపంతో సిపిఎం పార్టీ నాయకులను రైతులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి కురుమయ్య ఆరోపించారు.సోమవారం ఉదయం సిపిఎం పార్టీ ఆమనగల్ మండల కార్యదర్శి పిప్పళ్ళ శివశంకర్, మాజీ ఎంపీటీసీ బందారు లక్ష్మయ్య సిపిఎం పార్టీ తలకొండపల్లి మండల కార్యదర్శి గుమ్మడి కురుమయ్య ఫుల్ సింగ్ తండా రైతు నరసింహ నాయక్ లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.రీజనల్ రింగ్ రోడ్డుకు సంబంధించి హెచ్ఎండిఏ వారు ప్రకటన విడుదల చేసిన అనంతరం స్థానికంగా రైతులు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనేక రూపాల్లో శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపట్టి ఎమ్మార్వో గారికి ఆర్డీవో గారికి వినతి పత్రాలు అందజేశారు అయినా ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో ఈరోజు హెచ్ఎండిఏ కమిషనర్ గారిని కలిసి తమ బాధను చెప్పుకోవడానికి వెళుతున్న రైతులను తెల్లవారుజాము నుండే బాధిత గ్రామాలలో రైతుల ఇండ్ల వద్దకు వెళ్లి సోదాలు నిర్వహించి వ్యవసాయ పొలాల వద్ద రోడ్లపై ఉన్న నాయకుల ఫోన్లను ట్యాప్ చేసి లొకేషన్ ట్రైస్ చేసి అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో ప్రజా ఉమ్యాలను రైతు ఉద్యమాలను అణిచివేయలేరని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా మార్చిన అలైన్మెంట్ వెనక్కి తీసుకొని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు నిర్వహించి మార్కెట్ ధరకు అనుగుణంగా మూడంతలు రేటు చెల్లించి రైతుల ఆమోద అంగీకార పత్రాలు సేకరించిన తర్వాతనే నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తూ రైతులను మోసం చేసి బలవంతంగా భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే భవిష్యత్తులో మరింత ప్రజా ఉద్యమాలు రైతు ఉద్యమాలు ఉధృతంగా చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

జెడ్పిటిసి టికెట్టు అంజయ్య గౌడ్‌కు ఇవ్వాలి

తలకొండపల్లి అక్టోబర్ 6, ప్రభాతవార్త: తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడు కు తలకొండపల్లి మండల జడ్పిటిసి టికెట్ ఇవ్వాలని కోరుతూ సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వెల్జాల్ గ్రామానికి చెందిన అంజయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడుగా కొనసాగుతున్నాడని, గతంలో సింగల్ విండో చైర్మన్గా పనిచేశాడని అతనికి జెడ్పిటిసి టికెట్ ఇస్తే గెలిపించుకుంటామని సందర్భంగా ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసిన వెల్జాల గ్రామస్తులు

కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు శ్రీనివాసమూర్తి , భగవాన్ రెడ్డి, అంజయ్య గౌడ్ వెంకటరెడ్డి వెంక రెడ్డి కృష్ణయ్య గౌడ్ రవికిరణ్ సాయికుమార్ గౌడ్ తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి అక్టోబర్ 6, ప్రభాతవార్త: తలకొండపల్లి మండల పరిధిలోని ఆర్య నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని సూర్య నాయక్ తాండాకు చెందిన పాతులవాత్ వశ్య(65)అనే వ్యక్తి అనారోగ్యానికి గురై సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్ ఉప్పల ట్రస్ట్ నుంచి 3000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అంద జేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు నూకం వెంకటయ్య, జానీ, కిషన్, స్వాముల రవి నాయక్ తదితరులు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

ఏ ఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీదే విజయం

కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కుల్కచర్ల, అక్టోబర్ 06 ప్రభాతవార్త: ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యమని డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. సోమవారం కుల్కచర్ల గ్రామపంచాయతీలోని మినీ ఫంక్షన్ హాల్ లో పరిగి శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో స్థానిక నాయకులతో కలిసి రాబోయే ఎన్నికల్లో భాగంగా అ ఽసరించాల్సిన ముఖ్య విషయాల గురించి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎవరికి బీఫామ్ ఇచ్చిన వారిని గెలిపించాలని వారు కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల రూపంలో ఐదు లక్షల రూపాయలు అందజేస్తున్న ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్న ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ దేనాన్ని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయని అందుకోసం తమ తమ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బలపరిచిన నాయకుల ఽ గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి ఆనందం, మాజీ వార్డు మెంబర్ మోత్కూరి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిజిపిని కలిసిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

కొడంగల్,అక్టోబర్ 6ప్రభాతవార్త : తెలంగాణా రాష్ట్ర నూతన డీజీపీ శివధర్‌రెడ్డిని తెలంగా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు .రాష్ట్ర డీజీపీగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన శివధర్‌రెడ్డిని సోమవారం హైద్రాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో పుష్ప గుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిసినట్లు గురునాథ్‌రెడ్డి తెలిపారు.

డీజీపీని కలిసిన పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించాలి

..మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 6, ప్రభాతవార్త: సమాచార హక్కు చట్టం-2005పై వారోత్సవాల్లో భాగంగ జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల వారీగ అవగాహన సదస్సులు నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. సోమవారం ఆయన పేర్కొంటూ సమాచార వారోత్సవాల్లో భాగంగ సమాచార చట్టం-2005పై వారోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 5వ తేదీ నుంచి 12వరకు ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రచారం చేయాలని అన్నారు. జిల్లా, డివిజన్,మండల స్థాయిలలోని అన్ని కార్యాలయాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో ఈ అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలకు సమాచార హక్కు చట్టం గురించి వివరించాలన్నారు. ఈ చట్టాన్ని ఏ విధంగ ఉపయోగించుకోవాలి, చట్టం వల్ల కలిగే ప్రయోజనం గురించి ప్రజలలో పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ మనుచౌదరి సంబంధిత అధికారులకు సూచించారు.

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

నోడల్, పోలింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

రంగారెడి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06 ప్రభాతవార్త : రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలను నోడల్ అధికారులు, పోలింగ్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పోలీస్ అధికారులు, ఎంపీడీవోలు, ఎన్నికల నోడల్ అధికారులు, అడిషనల్ కలెక్టర్లతో కలిసి జిల్లాస్థాయి సమన్వయ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు సూచించారు. మండల స్థాయి ఎన్నికల అధికారులు ఒక టీం గా ఏర్పడి సమన్వయంగా పనిచేయాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల సభలు, ర్యాలీలు సమావేశాల కొరకు అనుమతి పొందాల్సి ఉంటుందని సంబంధిత సమాచారాన్ని ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించనట్లైతే నిబంధనలకు లోబడి ఖర్చుల పరిశీలన చేస్తారని అన్నారు. సరైన అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించకూడదని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్లయింగ్ సర్వేలెన్స్ టీం, స్టాటిస్టిక్ సర్వేలెన్స్ టీంలు, ఆయా టీంలలో పోలీసు శాఖ సిబ్బంది తప్పని సరిగా ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు ప్రొసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్ ఇతర ఎన్నికల సంబంధిత ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నిక ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు.పోలీసు శాఖ అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని డిసిపి సునీతారెడ్డి తెలిపారు. అడిషనల్ డిసిపిలు సమస్యాత్మక గ్రామాలను త్వరలో గుర్తించి తగిన విధంగా బందోబస్తు ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, సైబరాబాద్ పోలీస్ శాఖ అడిషనల్ డీసీపీలు, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, అభ్కరి శాఖ సుపరిడెంట్లు కృష్ణప్రియ, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, రెవెన్యూ డివిజినల్ అదికారులు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి

సన్న బువ్వ తినండ్రి.. చక్కగా చదువుండ్రి

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న మాజీ ఎంపీటీసీ

-మధ్యాహ్న భోజనం పరిశీలించిన మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ

నందిగామ అక్టోబర్ 6 ప్రభాతవార్త: నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనం మెను ఏర్పాట్లను పరిశీలించారు. సన్న బువ్వతిని క్రమశిక్షణతో చక్కగా చదవాలని విద్యార్థులకు సూచించారు. హైస్కూల్ నూతన భవన నిర్మాణం పనులు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు మరుగుదొడ్లు,మూత్రశాలల కోసం ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు బి జంగయ్య గౌడ్, చించేటి కృష్ణ గౌడ్, బి కృష్ణ యాదవ్, చించేటి శివ, శివగళ్ల సతీష్, గంగి శెట్టి శ్రీశైలం, గంగిశెట్టి ప్రమోద్, తడకల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సమీకృత గురుకులాల తరలింపుపై స్పష్టత ఇవ్వాలి

తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు

కొడంగల్,అక్టోబర్ 6ప్రభాతవార్త: కొడంగల్‌కు కేటాయించిన మెడికల్,వెటర్నరీ కళాశాలల,సమీకృత గురుకుల పాఠశాలలను లగచర్లకు తరలిస్తున్నారని వస్తున్న పుకార్లపై ప్రభుత్వం, అధికారులు స్పష్టత ఇవ్వాలని తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్‌పల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన అప్పాయిపల్లి 19 సర్వే నెంబర్ రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.కొడంగల్ మండలం అప్పాయి పల్లి,పాతకొడంగల్ గ్రామాల్లో పేద దళిత,బహుజనుల భూమిని మెడికల్,వెటర్నరీ కళాశాలలు,సమీకృత గురుకుల పాఠశాలల అభివృద్ధి పేరుతో సాగులో ఉన్న భూమి తీసుకొని అంగు, ఆర్భాటాలతో రాజకీయ నాయకులు,జిల్లా అధికారుల చేతుల మీదుగా భూమిపూజ చేసి పనులు ప్రారంబించారు.అనంతరం వీటిని వేరే ప్రాంతాలకు(లగచర్ల,హకీంపేట) గ్రామాలకు తరలిస్తున్నారనే చర్చ జోరుగా కొనసాగుతున్నదని,అంతేగాక వివిధ పత్రికల్లో వస్తున్న వార్తలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.అప్పాయిపల్లిలో మెడికల్, వెటర్నరీ కళాశాలకు తీసుకున్న భూమికి సంభందించి తమకు ఇస్తామన్న నష్టపరిహారం,ఉద్యోగాలు ఇంకా పూర్తిస్థాయిలో ఇవ్వకుండానే వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారని వస్తున్న వార్తలు ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుందని,దీనిపై ప్రభుత్వం, అధికారులు స్పష్టమైన వైఖరిని వెల్లడించాలన్నారు.అదే జరిగితే మా భూమిని మాకే ఇవ్వాలని లేదంటే పెద్ద ఎత్తున మరో ఉద్యమాన్ని చేయడానికి వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్రంలో పెట్టాల్సిన కోస్గీ బస్‌డిపో, పాలిటెక్నిక్,ఇంజనీరింగ్ కళాశాలలు ఇప్పటికే కేటాయించారని,మళ్ళీ మెడికల్,వెంటర్నరీ,సమీకృత గురుకుల పాఠశాలలు వేరే వేరే కారణాలతో లగచర్ల,హకీంపేట్‌కు తరలిస్తామంటే ఊరుకునేది లేదని,కొడంగల్‌లో ఐక్య కార్యచరణ కమిటీ ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అప్పాయిపల్లి 19 సర్వేనెంబర్ రైతులు పాల్గొన్నారు.

తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

మెడికల్ కళాశాల,ఇంటిగ్రెటెడ్ పాఠశాలను తరలించవద్దు : సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్‌కుమార్ మెడికల్ కళాశాల,ఇంటిగ్రెటెడ్ పాఠశాలలను లగచర్ల,హకీంపేటకు తరలించడం సరైదికాదని ప్రభుత్వం వెంటనే తరలించడాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ అన్నారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి రైతుల నుంచి మెడికల్ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే భూ సేకరణ చేయడంతో పాటు దినికి అనుగుణంగా 50 పడకల ఆసుపత్రిని 220 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందన్నారు.అలాగే పాతకొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ వసతి గృహాలను ఏర్పాటు చేస్తామని శంకుస్థాపన చేసి సంవత్సరం గడుస్తున్నా నత్తనడకన పనులు ప్రారంభించి ప్రస్తుతం ఎందుకు తరలిస్తున్నారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.కొడంగల్ నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎంతో ఆశలతో ఎదురుచూస్తున్నారని తీసుకొచ్చిన మెడికల్ కళాశాల,ఇంటిగ్రెటెడ్ వసతి గృహాలను తరలించి ఈ ప్రాంతానికి అన్యాయం చేయవద్దని కోరారు.

అలియాబాద్ మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులుగా తుంకి రమేశ్


అలియాబాద్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తుంకి రమేశ్‌కు నియామక పత్రాన్ని అందజేసిన డిసిసి అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి.పాల్గొన్న నాయకుల దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 6, ప్రభాతవార్త: అలియాబాద్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తుంకి రమేశ్ (మజీద్‌పూర్) నియమితులయ్యారు. సోమవారం అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీలకు కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం ఉత్తర్వులు వెలువడ్డాయి. అలియాబాద్ మున్సిపాల్టీకి కాంగ్రెస్ అధ్యక్షులుగా (శామీర్‌పేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) తుంకి రమేశ్ నియమితులు కాగా, మూడుచింతలపల్లి మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా దోసకాయల వెంకటేశ (ఉద్దెమర్రి మాజీ సర్పంచు) నియమితులయ్యారు. మేడ్చల్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన మున్సిపాల్టీలు అలియాబాద్ మున్సిపాల్టీకి కాంగ్రెస్ అధ్యక్షులుగా తుంకి రమేశ్ నియ మితులైనట్లు ఉత్తర్వులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి తుంకి రమేశ్‌కు అభినందనలు తెలిపి అందజేశారు. దీనికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌ల సహకారంతో ఆయన నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, జిపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎన్.విష్ణుగౌడ్, ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, సీనియర్ నాయకులు ముద్దం సంజీవరెడ్డి, ఎల మల్లేశ్, బండి రాంరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోదూరి నర్మదా, నాయకులు భూమిరెడ్డి, నవీన్‌రెడ్డి, బండి శ్రీకర్‌రెడ్డి, ఎం.నవీన్, ఎన్.వెంకటయ్య, వి.మహేశ్, తుంకి స్వామి, కె.వెంకటేశ, వి.బన్నీ,తదితరులు పాల్గొన్నారు. అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన తుంకి రమేశ్‌ను పలువురు నాయకులు అభినందించి సన్మానించారు. తనను అలియాబాద్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు డిసిసి అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డికి, పైన పేర్కొన్న నాయకులందరికి తుంకి రమేశ్ దన్యవాదాలు తెలియజేశారు.

విగ్రహ ప్రతిష్టాపనలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

ఘనంగా విగ్రహాల ప్రతిష్టాపన

మంచాల సెప్టెంబరు 6 ప్రభాతవార్త : మంచాల మండలం దాద్‌పల్లి గ్రామంలో శ్రీ ఈశ్వర రామాంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా మంచాల మండలం దాద్‌పల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం నుండి సోమవారం వరకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ భువనగిరి పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,రాజు నాయక్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు అయిన బీఆర్ఎస్ నేతలు

బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు

షాద్‌నగర్ రూరల్, అక్టోంబరు 6, (ప్రభాత వార్త) : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టిపీడిస్తుందని, రైతుల పక్షాన నిలబడవలసిన ప్రభుత్వం రైతులకు శాపంగా మారిందని బీఆర్ఎస్ నేతలు, గ్రామాల రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల ఆందోళన నేపథ్యంలో సోమవారం ఉదయం అయ్యవారిపల్లి, భీమారం గ్రామాలకు చెందిన నేతలు వీరేశం, శివలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి భూమిని నమ్ముకొని జీవనంసాగిస్తున్న పేద రైతుల పొట్టను కొట్టేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని, కనీసం నిరసన తెలిపే స్వేచ్ఛను కూడా ఇవ్వకుండా అరెస్టులతో బెదిరింపులకు దిగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ ఏ ఆందోళన చేసిన ముందస్తుగానే అరెస్టులను చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు. త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై పోరాడుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

అలుగులో పర్యాటకుల సందడి..

అలుగు నీటి ప్రవాహం వద్ద సరదాగా గడుపుతున్న పర్యాటకులు

దుద్యాల్, అక్టోబర్ 06, ప్రభాతవార్త: మండల పరిధిలోని హస్నాబాద్ చెరువు కలుగు పారుతుండడంతో పర్యాటకులతో సందడి నెలకొంది. గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం అలుగులో ఆనందంగా గడుపుతున్నారు. గత రాత్రి కురిసిన భారీ వర్షానికి సోమవారం అలుగు ఉధృతి మరింత పెరిగింది. దీంతో పర్యాటకుల తాకిడి పెరిగి అలుగులో సందడి వాతావరణం ఏర్పడింది.

ఆసరా పింఛన్ల సరఫరాలో ఇబ్బందులు

-కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు బోడి వెంకట్‌రెడ్డి

దౌల్తాబాద్,అక్టోబర్ 06,ప్రభాతవార్త: ఆసరా పింఛన్ల సరాఫరాలో వృద్ధులు,వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను తొలగించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు బోడి వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.సోమవారంరోజు దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ...పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న ఆసరా పింఛన్లతో వృద్ధులు,వికలాంగులు,వితంతువులు ఎంతో ధీమాగా ఒకరిపై ఆధారపడకుండా ఆర్థికంగా ఎవ్వరి దగ్గర చేయి చాపకుండా జీవనం కొనసాగిస్తున్నారన్నారు.పింఛన్ల పంపిణీలో ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతి వలన వృద్ధులు,వికలాంగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.వారు పింఛన్లను తీసుకునే సందర్భంలో వేలి ముద్రలు సరిగ్గా రాక పోవడం,కళ్ళ స్కానింగ్ ద్వారా సైతం పింఛన్ తీసుకునేందుకు సర్వర్ ఇబ్బందులు కలగడంతో వారు పింఛన్ డబ్బులు తీసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కావున ప్రభుత్వం ఇట్టి విషయం పట్ల పునరాలోచించి వేలి ముద్రలు,కళ్ళ ద్వారా పింఛన్ తీసుకునేందుకు ఇబ్బందులు పడుతున్న వృద్ధులు,వికలాంగులకు గతంలో మాదిరిగా పంచాయితీ కార్యదర్శుల లాగిన్‌తో పింఛన్‌లు ఇప్పించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం తీసుకునే ఈ నిర్ణయంతో వృద్ధులు,వికలాంగులకు ఎంతో మే

ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాల్సిందే

-మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి /చౌడాపూర్ కులకర్ల అక్టోబర్6,ప్రభాతవార్త: పరిగి నియోజకవర్గం ఉమ్మడి మండలాల్లో చౌడపూర్ కులకర్ల గురుదత్త ఫంక్షన్ హాల్ లో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల జెడ్పిటిసిలు ఎంపిటిసిలు బిఆర్ఎస్ కథలో వేసుకోవాలని సూచించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో అధికారం చేపట్టి తీరా చూస్తే సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు. రైతుబంధుకు రామ్ రామ్ పెట్టింది. కళ్యాణ లక్ష్మీ తులం బంగారం ఇస్తామని ఎన్నికల ముందు ఆమె ఇచ్చి కెసిఆర్ కిట్టు. బతుకమ్మ చీరలు. అనేక సంక్షేమ పథకాలను నిలిపివేయడం జరిగింది. రైతులకు యూరియా గురించి వెళితే రైతులపై లట్టి ఛార్జ్ చేయించడం జరిగింది. ఇలాంటి ప్రభుత్వం పై కర్రు కాల్చి వాత పెట్టాలి అని సూచించడం జరిగింది. ఇంతకుముందు జెడ్పిటిసి రాందాస్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందడం జరిగింది. ఎంపీపీ కూడా సత్య హరిచంద్ర టిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందడం జరిగింది. ఉమ్మడి మండలాలలో 42 గ్రామపంచాయతీలకు 36 గ్రామపంచాయతీల సర్పంచులు టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి గెలుపొందడం జరిగింది.. రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాలు బిఆర్ఎస్ ఖాతాలో వేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి. చౌడపూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తినేని సుధాకర్ రెడ్డి. మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పీరంపల్లి రాజు. సారా శ్రీనివాస్. మలే కృష్ణయ్య. మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్. రాజప్ప. నర్సింలు. సునంద. మఠం రాజశేఖర్. మాజీ ఎంపిటిసిలు. మాజీ సర్పంచులు మండల కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జ్ఞాన సరస్వతి ఆలయానికి రూ. లక్ష విరాళం

ఆలయ అభివృద్ధికి తేజస్విని మొదటినెల జీతాన్ని అందచేస్తున్న ఆమె తల్లిదండ్రులు

యాచారం,అక్టోబర్ 6, ప్రభాతవార్త: యాచారం మండల పరి ధిలో నందివనపర్తి గ్రామంలో కొలువుదీరిన జ్ఞాన సరస్వతికి అమ్మవారికి గ్రామానికి చెందిన గౌతమి విద్యాలయ ప్రిన్సిపల్ వెంకటరెడ్డి కుమార్తె తేజస్విని మొదటి నెల జీతాన్ని అమ్మవారికి సమర్పించారు. తేజస్విని అమెరికాలో ఎంఎస్సీ పూర్తి ఉద్యోగులు సాధించిన సందర్భంగా 101116 రూపాయలను అమ్మవారికి సమర్పించారు. కృషి పట్టుదలతో చదివి అమ్మవారి అనుగ్రహం తోడైతె ఉద్యోగం పొంది కుటుంబ సభ్యులకు సంపూర్ణ మద్దతు,ఉదారంగా, వినమ్రతతో తన మొదటిది వేతనం నుండి కొత్త అమ్మవారి ఆలయ అభివృద్ధికి సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు సదా వెంకటరెడ్డి, ఐలపురం జలంధర్ రెడ్డి, కొండూరి అంజయ్య గుప్తా, మూడేడ్ల వెంకట్ రెడ్డి, ఆలయ అర్చకులు, వెంకటరెడ్డి దంపతులు, ఊరే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసి సరికొండ పాపయ్య ఆకస్మిక మృతి

కేశంపేట అక్టోబర్ 6 ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని వేమలనర్వ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సరికొండ పాపయ్య సోమవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. పాపయ్య ఎంపిటిసిగా గ్రామానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. పాపయ్య మృతికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కేశంపేట మండ లానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు సీనియర్ నాయకులు పాపయ్య కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సామాజిక సేవా దృక్పథంతో కార్యక్రమాలు

ఘట్‌కేసర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రి, బస్‌టెర్మినల్ ఆవరణలో సోమవారం సోషల్ వెల్ఫేర్ టీం ఆధ్వర్యంలో బేబీ కిట్లు పంపిణీ చేసి అన్న వితరణ చేశారు. సోషల్ వెల్ఫేర్ టీం 8వ వార్షికోత్సవం సందర్భంగా టీం సభ్యులు ఆసుపత్రిలో బేబీ కిట్లు అందజేసి బస్‌టెర్మినల్ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. టీం ఆధ్వర్యంలో భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో టీం సభ్యులు మడిపడిగె శంకర్, దర్శనం శివదీపక్, మడిపడిగె బాలకృష్ణ, కొమిరిశెట్టి శ్రావణ్, రాధారం కార్తిక్, శివ, దాసరి సాయి, సోమసాని రాజ్‌కుమార్, శివ, మన్నె సాయి, నోముల ప్రశాంత్, బేతాల నర్సింగ్‌రావు, బల్లె సాయి, మధు, సాయి, గోపాల్, ఎండి.సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల గొడవతో పెద్దల కొట్లాట.. వ్యక్తి మృతి

ఘట్‌కేసర్, అక్టోబర్ 6, ప్రభాతవార్త: పిల్లలు గొడవ పడి పెద్దలకు చెప్పడంతో వారు కొట్లాడగా కొద్దిసేపటికి ఒవ్యక్తి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో ఈనెల 5వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు సయ్యద్ అమీర్ ఇంట్లో ఉండగా తన ఇంటి ముందు పన్ను పిల్లలు అసీనా, అజ్మెద్, సయ్యద్ అలీ కుమారుడు అబూ ఒకరితో ఒకరు గొడవ పడుతుండగా సయ్యద్ అమీర్ (34) వచ్చి గొడవ చేయవద్దని అబూతో చెప్పగా అబూ ఇంటికి వెళ్లి తండ్రి సయ్యద్‌అలీకి చెప్పగా అతను వచ్చి సయ్యద్ అమీర్‌తో గట్టిగ అరుస్తూ ఒకరినొకరు చేతులతో కొట్టుతుండగా చుట్టుపక్కల వారు ఇరువురిని విడిపించి ఎవరి ఇంటికి వారిని పంపించారు. 30 నిముషాల తర్వాత సయ్యద్ అమీర్ ఛాతీ నొప్పి, వాంతులు, శరీరం చెమటలు పడుతున్నాయని చెప్పడంతో అతని కుటుంబసభ్యులు ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. సయ్యద్‌అలీ చేతులతో కొట్టిన గాయాల వల్ల గానీ లేదా గుండెనొప్పి కారణంగా చనిపోయాడని అనుమానిస్తూ మృతుని భార్య సోనీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. సయ్యద్ అమీర్ మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు.

అనుమతులు లేని ఓయో లాడ్జి సీజ్

అన్నోజిగూడలో ఓయో హోటల్ భవంతిని సీజ్ చేస్తున్న మున్సిపల్ అధికారులు

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 6, ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లాలోని పోచారం మున్సిపాల్టీ పరిధిలో నిర్వహిస్తున్న ఒయో సెంటర్ (లాడ్జి)ని మున్సిపల్ అధికారులు సీజ్‌చేశారు.

సోమవారం మేడ్చల్ జిల్లాలోని పోచారం మున్సిపల్ అధికారులు సందర్శించి ఆ ఒయో సెంటర్‌ను సీజ్ చేశారు. ఇటీవలనే అక్రమంగా రెసిడెన్షియల్ భవనంలో నడుస్తున్న ఒయో సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు స్థానికులు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనికి మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే ఒయో సెంటర్‌ను లాడ్జిని నడపకూడదని కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ఆ ఒయో సెంటర్‌ను సీజ్ చేశారు. ప్రజలకు ఇబ్బందికరంగా కొనసాగుతున్న ఒయో సెంటర్‌ను రద్దు చేయాలని నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు పై సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేయటం, జిల్లా కలెక్టర్‌కు కూడ ఫిర్యాదు అందటంతో నోటీసులు జారీ చేసి ఒయో సెంటర్‌ను సీజ్ చేశారు.

హైస్కూల్ నిర్మాణం కోసం పిల్లర్ గుంతలు షురూ

-పనులను దగ్గరుండి పరిశీలించిన ఎంఈఓ శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు,పూర్వ విద్యార్థులు

నందిగామ అక్టోబర్ 6 ప్రభాతవార్త: నందిగామ మండల కేంద్రంలో షాద్నగర్ ఎమ్మెల్యే,పూర్వ విద్యార్థి వీర్లపల్లి శంకర్ సహాయ సహకారంతో కొత్తగా నిర్మిస్తున్న హైస్కూల్ నిర్మాణ పనులను సోమవారం జేసీబి సహాయంతో పిల్లర్ గుంతలు తీశారు.ఈ పనులను ఎంఈఓ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నేతలు జిల్లెల్ల బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, పూర్వ విద్యార్థులు సి కృష్ణ గౌడ్,బి జంగయ్య గౌడ్, ధార యాదయ్య, బి కృష్ణ యాదవ్, చించేటి శివ, గంగిశెట్టి శ్రీశైలం, గంగిశెట్టి ప్రమోద్,ఎస్ సతీష్(సత్తిపండు) తడకల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్ పిల్లర్ గుంతలను పరిశీలిస్తున్న నాయకులు

ఆర్థిక సాయం అందజేస్తున్న శ్రీనివాస్, తదితరులు

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

కేశంపేట అక్టోబర్6 ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన మల్లి రాములమ్మ సోమవారం ఆకస్మికంగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు పాలాది శ్రీనివాస్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపి అంత్య క్రియల ఖర్చులు నిమిత్తం 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయంగ అందజేశారు.ఈ కార్యక్రమంలో తట్టేపల్లి నరసింహ, పులి శ్రీకాంత్, ప్యారాసాని శివ, మల్లి రామయ్య, ధనగళ్ళ బాలరాజ్, మల్లి వెంకటేష్, ధనగళ్ళ వెంకటేష్, కొమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ మిత్రుడికి ఆర్థిక సాయం

కేశంపేట అక్టోబర్ 6 ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199495 సంవత్సరంలో పదవ తరగతి చదివినటువంటి మిత్రులలో మినమోనిపల్లి గ్రామావాసి ఏ. బాలరాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. విషయాన్ని తెలుసుకున్న తోటి మిత్రులు సోమవారం ఆయన ఇంటికి వెళ్లి మిత్రుడిని పరామర్శించారు. తమ వంతుగా ఆర్థిక సాయం అందించారు. మిత్రుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బాలరాజ్, రోళ్లు శ్రీనివాస్, సురేష్ చంద్రశేఖర్ నరసింహ శేఖర్ అంజయ్య పాల్గొన్నారు.

అప్రోచ్ రోడ్డుతో అవస్థలు....

-కోట్లు ఖర్చుపెట్టిన పూర్తికాని అప్రోచ్ రోడ్డు
-ఇబ్బంది పడుతున్న వాహనదారులు
-అసంపూర్తి పనులతో ప్రజల అవస్థలు

వంతెన వద్ద బురదమయంగా మారిన రోడ్డు

వంతెన రోడ్డుపై గుంతలు

ధారూరు, అక్టోబర్ 06 ప్రభాతవార్త: వంతెన గురించి చెప్పాలంటే ఒక చరిత్రనే ఉంది. 2016 లో కురిసిన భారీ వర్షానికి ధారూర్ మండల పరిధిలోని దోర్నాల స్టేషన్ ధారూర్ గ్రామాల మధ్య ఉన్న వంతెన కొట్టుకుపోయింది. 2017 లో వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయి. అయితే అప్పుడు ప్రారంభమైన వంతెన నిర్మాణం ఎనిమిది సంవత్సరాల తర్వాత పూర్తయిన అప్రోచ్ రోడ్ మాత్రం వేయలేరు. వివరాల్లోకి వెళితే, వంతెన నిర్మించి, ఇరువైపులా అప్రోచ్ రోడ్డు వేయకుండా వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికులకు నరకం చూపుతుంది. ఎంతోమంది కాంట్రాక్టర్లు మారినప్పటికీ ఏ ఒక్కరి చేతిలో కూడా అప్రోచ్ రోడ్ పూర్తి కాలేదు. సుమారు 30 నుంచి 40 గ్రామాల ప్రజలు ధారూర్ మండల కేంద్రంతో పాటు, పెద్దేముల్, కోటిపల్లి, వికారాబాద్, తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే వంతెన వద్ద తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మొత్తం బుడదమయంగా మారడంతో పాటు భారీ గుంతలు ఏర్పడ్డాయి. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఆ రోడ్డుపై ప్రయాణిస్తే వాహనాలకు తరచూ ఏదో ఒక రిపేర్ అవుతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో పలుమార్లు ప్రమాదాలు సైతం జరిగాయని, ఆదమరిస్తే మాత్రం ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని స్థానికులు చెప్పుకొస్తున్నారు. కోట్ల రూపాయల నిధులు మంజూరైన ప నులు పూర్తి కాకపోవడంతో పలు విమర్శలు సైతం పుట్టుకొస్తు న్నాయి.ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అప్రోచ్ రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

పట్టపగలే వృద్ధురాలిని బురిడీ కొట్టించిన దొంగలు

దొరికిన దొంగలు

బాధితురాలు చెన్నమ్మ

వివరాలు సేకరిస్తున్న పోలీసులు.

- మాయమాటలు చెప్పి ఆపై బంగారు ఆభరణం కాజేసి..
- వెలిజర్లలో ఘటన వెంటనే గాలింపు చేపట్టిన స్థానికులు
- ఇద్దరు దొంగలను దొరికించుకుని దేహశుద్ధి
- షాద్ నగర్ పోలీసులకు అప్పగింత

షాద్‌నగర్, అక్టోంబరు 6, (ప్రభాత వార్త) : పట్టపగలే ఓ గ్రామంలో వృద్ధ మహిళలను నమ్మించి బంగారు ఆభరణాలను తళ తళ మెరిసేలా చేస్తామని చెప్పి ఆ తర్వాత బంగారు నగను కాజేసిన ఇద్దరు దొంగలను గ్రామస్తులు అత్యంత చాకచక్యంగా పట్టుకొని దేహ శుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం..వెలిజెర్ల గ్రామానికి చెందిన వృద్ధ మహిళ బ్యాగరి చిన్నమ్మ ఇంటి వద్దకు ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చారు. బంగారు నగలను మెరిసేలా కడిగి ఇస్తామని చెప్పడంతో సదరు వృద్ధురాలు వారి నమ్మి వెండి కడియాలు ఇచ్చింది. వాటిని బాగా శుభ్రం చేసి మెరిసేలా చేశారు. ఆ తరువాత మెడలో ఉన్న తులంన్నర బంగారు గుండ్ల హారం కూడా మెరిసేలా చేస్తామని చెప్పడంతో వృద్ధురాలు చెన్నమ్మ నమ్మింది. అంతలోని ఇంట్లో స్టవ్ పై నీళ్ళు పోసి పసుపు వేసి అందులో నగలు వేసినట్లు నటించారు. తెల్లగా అయిందని వాటిని టిఫిన్ బాక్స్ లో పెట్టామని వృద్ధురాలికి చెప్పారు. అంతలోనే వృద్ధురాలికి మైకం వచ్చేలా చేశారు. మహిళ మత్తు నుండి కోలుకొని ఆ తరువాత స్థానికులకు తన నగ గురించి చెప్పడంతో గ్రామస్తులు అప్పటికప్పుడు అప్రమత్తమై కొత్తవారు గ్రామాల్లోకి ఎవరు వచ్చారు అని వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో టీ పాయింట్ వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు తరసపడ్డారు వారి వద్ద తెల్లని కొన్ని పౌడర్లు ఇతర వస్తువులు కనిపించాయి. గ్రామస్తులు అనుమానంతో వారిని గ్రామపంచాయతీ వద్దకు తీసుకువచ్చి నిర్బంధించారు. ఆ తర్వాత దే శుద్ధి చేయడంతో దొంగలు ఒప్పుకొని నగ తామే కాజేసినట్లు ఒప్పుకున్నారు. నగలు తీసుకెళ్లి ఓ ప్రాంతంలో దాచి పెట్టారు. చివరకు ఆ బంగారు వస్తువులు చేజెక్కించుకున్న గ్రామస్తులు వెంటనే షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగలను చిత్తశుద్ధి చేసి పోలీసులకు అప్పచెప్పారు. ఈ సంఘటనతో గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. స్థానికులు అప్రమత్తమై వెంటనే దొంగలను పట్టుకున్న తీరు పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. ప్రస్తుతం పోలీసులు స్థానికంగా విచారణ జరుపుతున్నారు. దొరికిన ఇద్దరు దొంగల వద్ద యువ తెల్లని పౌడర్లు ఇతర వస్తువులు కనిపించాయి వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఫిర్యాదులను స్వీకరించిన అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియల దృశ్యం

ప్రజావాణిలో సమస్యల వెల్లువ

..అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలి
..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 6 ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో సమస్యలపై ప్రజల నుంచి పలు ఫిర్యాదులు అందాయి. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి 61ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగ అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డిలు పేర్కొంటూ జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి వెంటనే వాటిని పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందించిన వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలని అన్నారు. ధరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికపుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని వారు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గొప్ప ఉదారత చాటుకున్న కాంగ్రెస్ నాయకుడు

- 200 గజాల స్థలాన్ని కంసాన్ పల్లి గ్రామానికి దానం
- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు

ఎమ్మెల్యే సమాక్షంలో స్థలాన్ని విరాళంగా ప్రకటిస్తున్న మున్నా

షాద్‌నగర్ రూరల్, అక్టోంబరు 6, (ప్రభాత వార్త) : ఫరూఖ్‌నగర్ మండలం కంసాన్‌పల్లి గ్రామానికిచెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మున్నా సొంత గ్రామానికి 200 గజాల స్థలాన్ని గ్రామానికి విరాళంగా అందజేశారు. కంసాన్‌పల్లి గ్రామంలో గంధోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి సమాక్షంలో ఆయన తమ తాత పేరుపై గ్రామానికి స్థలాన్ని విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టిన ఊరి కోసం ఎదైనా చేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామస్థుల సౌకర్యార్థం ఆ స్థలంలో బస్టాండ్ నిర్మాణం చేపట్టి అందజేస్తానని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అంచలంచలుగా ఎదుగుతున్న తన గొప్ప మనస్సును చాటుకుంటూ సొంత గ్రామానికి సుమారు 200 గజాల స్థలాన్ని విరాళంగా ప్రకటించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. గ్రామాల్లో అందరు ఐక్యమత్యంతో ముందుకు వెలితే ఆ గ్రామాలు మరింత అభివృద్ధి సాదిస్తాయని అన్నారు. ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన మున్నా మునుమ్ముందు మరిన్ని ఉన్నత శిఖరాలు అందిరోహించాలని ఆయన ఆకాక్షించారు. మున్నా ప్రకటనతో గ్రామస్థులు, పెద్దలు, యువకులు హర్షం వ్యక్తం చేసి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు

కంసాన్ పల్లి దర్గాలో ఘనంగా గంధోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నేతలు

షాద్‌నగర్ రూరల్, అక్టోంబరు 6, (ప్రభాత వార్త) : ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని కంసాన్ పల్లి గ్రామంలోని దర్గా వద్ద రెండు రోజులపాటు సాగిన గంధోత్సవ వేడుకలు ఆదివారం రాత్రి ముగిసాయి. మహ్మద్ సలీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గందోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. కంసాన్ పల్లి గ్రామంలో ఐక్యమత్యానికి ప్రతీకగా నిలిచేవిధంగా గంధోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని ఆయన కొని ఆడారు. అల్లా దయ షాద్ నగర్ ప్రజలందరి పై ఉండాలని, ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ ఉత్సవంలో ముఖ్య ఘట్టమైన గంధ సమర్పణ కార్యక్రమానికి స్థానిక మైనార్టీ సోదరులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మత సామరస్యాన్ని చాటుతూ జరిగిన ఈ వేడుకలో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఉత్సవానికి హాజరైన భక్తులకు దర్గా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మైనార్టీ సోదరులు, గ్రామస్తులు, వివిధ పార్టీల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

జగ్గంగూడలో రేషన్‌బియ్యం పట్టివేత

..ప్రజల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి
అక్రమంగా నిల్వ ఉంచిన 10క్వింటాళ్ల బియ్యం స్వాధీనం
,,రవినాయక్‌పై కేసు నమోదు చేసిన శామీర్‌పేట పోలీసులు

శామీర్‌పేట, అక్టోబరు 6,ప్రభాతవార్త: జగ్గంగూడ గ్రామంలో రేషన్‌బియ్యంను ప్రజల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్న ధనావత్ రవినాయక్ (48) ఓ చోట నిల్వ ఉంచిన 10క్వింటాళ్ల ఆ బియ్యంను పట్టుకుని స్వాధీనం చేసుకుని ఫొరసరఫరాల అధికారికి అప్పగించినట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో లింగాపూర్‌తండకు చెందిన దనావత్ రవినాయక్ జగ్గంగూడ గ్రామంలో రేషన్‌షాపు నుంచి గతంలో రూపాయి కిలో బియ్యం తీసుకున్న వారి ప్రజల ఇంటింటా తిరిగి రేషన్‌బియ్యంను తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్మకానికి పెట్టి ఓ చోట అక్రమంగా రవినాయక్ నిల్వ ఉంచినట్లు సమాచారం అందటంతో వెంటనే చేరి ఆ బియ్యంను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆ బియ్యంను ప్రజల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం అందటంతో పోలీసులు దాడి చేసి ఆ వ్యక్తి నుంచి నిల్వ ఉంచిన బియ్యంను స్వాధీనం చేసుకుని సివిల్‌సప్లయి అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.